బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

◆ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ధరూరు, అక్టోబర్ 7: ప్రతి గ్రామంలో మౌలిక సౌకర్యాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ధరూరు నుంచి బల్గెర వరకు బీటీరోడ్డు నిర్మాణ పనులకు మండల కేంద్రంలో ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలోనే పనులను నాణ్యవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. అవసరమైన చోట స్పీడ్ బ్రేకులు, సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణ సమయంలో సూచిక బోర్డులు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లేదంటే జరిగే ప్రమాదాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని సూచించారు. రోడ్డు పనులు పూర్తయితే ప్రజలు ఇబ్బందులు లేకుంగా ప్రయాణం చేయవచ్చన్నారు. మన సంక్షేమం కోసం పరితపిస్తున్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి గుండెల్లో పెట్టుకుని కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, జెడ్పీటీసీ పద్మ, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ పద్మమ్మ, ఎంపీటీసీ దౌలన్న, పార్టీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సర్వారెడ్డి, బండ్ల విజయ్, బీమ్‌రెడ్డి, చంద్రశేకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జాంపల్లి భరతసింహారెడ్డి, సంజీవ్, అబ్రహం, డీఎన్ వెంకటన్న, జబ్బర్‌మియా, గోకారి, బుడుత రాములు తదితరులు పాల్గొన్నారు.

ధరూరు- బల్గెర బీటీరోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

బాధిత కుటుంబానికి పరామర్శ

ఒక్క మార్కుతో కానిస్టేబుల్ జాబ్ పోయిందని మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న దేవార్జున్ కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి పరామర్శించారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మండల కేంద్రానికి చెందిన నర్సింహులు కుమారుడు చనిపోగా శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో స్టేట్ కన్స్యూమర్ ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జెడ్పీటీసీ పద్మ, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ పద్మమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకట్రాములు, పార్టీ మండల అధ్యక్షుడు డీఆర్ విజయ్‌కుమార్, బీసీ సెల్ కన్వీనర్ శ్రీనివాసులు ఉన్నారు.

ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రభుత్వం

ఓబులోనిపల్లిలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

ధరూరు, అక్టోబర్ 7: ఆడపడుచులకు అండగా నిలిచిన ప్రభుత్వం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. మండలంలోని ఓబులోనిపల్లిలో మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పరశురాముడు, మండల యూత్ ప్రెసిడెంట్ చిట్టెం పురుషోత్తంరెడ్డి, నాయకులు రాధ, రాధమ్మ, నాగన్న, గోవిందు, శ్రీనివాస్‌రెడ్డి, కుర్వ మల్లన్న, బండ్ల విజయ్‌సింహారెడ్డి, చిన్నగోవిందు, లక్ష్మన్న, మహిళలు, యూత్ పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

ధరూరు, అక్టోబర్ 7: ఎఫ్ఆర్ఎస్ ప్రతి పాఠశాలలో కచ్చితంగా అమలు చేయాలని డీసీఈబీ సెక్రటరీ ఎన్ ప్రతాపరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండలంలోని భీంపురం, ఎములోని పల్లి, పెద్దపాడు, చిన్నపాడు, పారుచర్ల, సోంపురం పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఎస్ఏ-1 మార్కుల జాబితాను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీ నర్సింహులు పాల్గొన్నారు.

ఆలయంలో భక్తుల రద్దీ

దాతను సత్కరిస్తున్న అర్చకుడు

మల్దకల్, అక్టోబర్ 7: ఆదిశిలా క్షేత్రం లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా అర్చకులు బిందెసేవ, పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు దేవాలయం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ సవారన్న, రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రావు, శేఖరయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వంటపాత్రలువిత రణ..

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న రామాంజనేయులుగౌడ్ దంపతులు ఆలయానికి రూ.13వేలు వెచ్చించి, వంట పాత్రలను వితరణ చేశారు. అనంతరం దాతలను అర్చకుడు మధుసూదన్‌చారి, అరవిందరావు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు.

యువకుడికి సన్మానం

ఉల్గెపల్లిలో విష్ణును సన్మానిస్తున్న యువకులు

మల్దకల్, అక్టోబర్ 7: మండలంలోని ఉల్గెపల్లి గ్రామానికి చెందిన విష్ణు కానిస్టేబుల్ పరీక్షలో ప్రతిభ కనబర్చి కొలువు సాధించినందుకు శనివారం గ్రామానికి చెందిన కొందరు యువకులు విష్ణుతో పాటు అతడి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువు యువకులు మాట్లాడుతూ గ్రామ చరిత్రలో ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగం ఎవరికీ రాలేదన్నారు. అయితే కానిస్టేబుల్‌గా విష్ణు ప్రభుత్వ ఉద్యోగం సాధించి, గ్రామానికి మంచిపేరు సాధించి పెట్టాడన్నారు. కార్యక్రమంలో యువకులు హనుమంతు, భీముడు, శ్రీను, వెంకటేశ్, రాము, రఘు, మోహన్, రమేశ్‌రాజు పాల్గొన్నారు.

విపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు

గద్వాల రూరల్, అక్టోబర్ 7: ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే సాధ్యమని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మెళ్లచెర్వులో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అందజేస్తున్న అభివృద్ధి పథకాలగురించి వివరించారు. విపక్షాల మాటలు నమ్మవద్దని, అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇస్తున్నారని చెప్పారు. అభివృద్ధి ఇలాగే కొనసాగించాలంటే మరోసారి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, వైస్ ఎంపీపీ దామోదర్, సర్పంచ్ దేవకర్ణమ్మ, ఉప సర్పంచ్ కల్యాణి, బీఆర్ఎస్ నాయకులు రమేశ్‌నాయుడు, వేణు, గోపిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రాముడు, అశోక్ రెడ్డి, నీలేశ్వర్‌రెడ్డి, శాంతిరాజ్, జెమ్స్ పాల్గొన్నారు.

అమ్మాయిలను వేధిస్తున్న యువకులపై కేసు

గద్వాల అర్బన్ అక్టోబర్ 7: అమ్మాయిలను వేధిస్తున్న ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సీ కె.సృజన శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పలు కాలేజీల్లో విద్యార్థినులు, యువతులు ఉదయం, సాయంత్రం రోడ్డు మీద వెళ్లే క్రమంలో కొందరు పోకిరీలు వెంటపడి వేధిస్తున్నట్లు సమాచారం రావడంతో, షీటీం పలు బృందాలను ఏర్పాటు చేసి నిఘా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అమ్మాయిలను వేధిస్తున్న రాజేశ్, చరణ్, నాగరాజును పట్టుకొని, వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పాఠశాలలో శిక్ష ఏక్‌సంకల్ప్

గట్టు, అక్టోబర్ 7: నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్‌కు సంబంధించి స్థానిక పాఠశాలలో శిక్ష ఏక్ సంకల్ప్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులను సన్మానించారు. డిజిటల్ పాఠ్యాంశాలు, జాయ్ ఆఫ్ లర్నింగ్, బాలికల విద్య మొదలగు అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో కొండారెడ్డి, బ్లాక్ లెవెల్ అధికారులు కమలాదేవి, ప్రసాద్, పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థికి మెమెంటో అందజేస్తున్న ఎంఈవో కొండారెడ్డి

పాతపాలెంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

కేటీదొడ్డి, అక్టోబర్ 7: కేటీదొడ్డి మండలం పాతపాలెంలో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ బీఆర్ఎస్ నాయకులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచమే మెచ్చిన మేధావి విగ్రహం ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్, ఉప సర్పంచ్ కృష్ణయ్య, వార్డు మెంబర్ శారదమ్మ, నాయకులు వెంకన్‌గౌడ్, కృష్ణ, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు రంగస్వామి, వెంకటప్ప, రాములు, ఆంజనేయులు, బలగేరి బాబు పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటన వాయిదా

గద్వాల అర్బన్, అక్టోబర్ 7: ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అచ్చంపేట, గద్వాల అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆదివారం పలుఅభివృద్ధి, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు హాజరు కావాల్సిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన వాయిదా పడిందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.

పశు సంరక్షణకు ప్రత్యేక కృషి

పశువులకు టీకాల పంపిణీని పరిశీలిస్తున్న అధికారి వెంకటేశ్వర్లు

గద్వాల అర్బన్ అక్టోబర్ 7: పశువులకు వస్తున్న రోగాలపై సకాలంలో స్పందించి పశు వైద్యుల సూచనల మేరకు వ్యవహరిస్తే రోగాలబారిన పడకుండా చూసుకోవచ్చని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం చెనుగోనిపల్లిలో పశు సంవర్ధక శాఖ అధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల టీకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొని ఆవులు, గేదెలకు మొత్తం 51 పశువులకు టీకాలు వేశారు. అలాగే 48 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి శంకరయ్య, గోపాలమిత్ర సూపర్‌వైజర్ వంశీకృష్ణ, శశికుమార్ తదితరులు ఉన్నారు.

బాడీ బిల్డింగ్ పోటీల్లో గద్వాల విజయం

గద్వాల అర్బన్ అక్టోబర్ 7: ఢిల్లీలో శనివారం జరిగిన డాక్టర్ ఫ్లెక్స్ క్లాసిన్ మెన్స్ ఫిజిక్ బాడీ బిల్డింగ్ పాటీల్లో గద్వాల ఐకానిక్ యువకులు విజయం సాధించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మెడల్స్‌తో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు.

సాధించిన మెడల్స్‌తో యువకులు